06ATP27_06ATP27.qxd 13-01-2025 PM 11:07 Page 1



# ఘనంగా భోగివేడుకలు

**రామగిరి, జనవరి 13 ప్రభాతవార్త**



ముగ్గులు వేస్తున్న చిన్నారులు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో భోగి వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే వీధుల్లో భోగి పంటలు వేసి పండుగకు స్వాగతం పలికారు. భోగి స్నానాలు ఆచరించి ఇళ్ల ముందు కళ్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేశారు. పుర వీధులు రంగురంగుల ముగ్గులతో నిండిపోయాయి. ముగ్గులపై గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. చిన్నారులు ఆటలతో ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. మొదటి రోజు భోగిని గుమ్మడి పచ్చడి, గుగ్గిళ్ల వాటితో పండుగ వేసుకున్నారు. వివిధ పట్టణాల నుంచి సెలవులకు ఉద్యోగులు, విద్యార్థులు తరలివచ్చి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

# ఘనంగా భోగి సంక్రాంతి సంబరాలు

**తాడిమర్రి జనవరి 13 (ప్రభాతవార్త)**



భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

మండల వ్యాప్తంగా భోగి మరియు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రజలకు భోగభాగ్యాలను ప్రసాదించే భోగి వేడుకలను సోమవారం మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే ఇళ్ళ లోగిళ్ళను రంగవల్లులతో నింపి గొబ్బెమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసిభోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంటి ఆవరణలో భోగి మంటలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భోగి సంక్రాంతి శుభ సందర్భంగా ప్రజలందరూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని నూతన సంవత్సరంలో ప్రజలందరికీ విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

# వైసీపీ మండల కన్వీనర్ గా ఆర్వేటిరామాంజనేయులు నియామకం

**తాడిమర్రి జనవరి 13 (ప్రభాతవార్త)**



వైకాపా కన్వీనర్ గా ఎన్నికైన ఆర్వేటి.రామాంజనేయులు

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల కన్వీనర్‌గా ఆర్వేటి రామాంజనేయులు నియమితులయ్యారు. పార్టీకోసం కష్టపడి పని చేసినందుకు కృతజ్ఞతగా ఆయనను మరో రెండేళ్లపాటు కన్వీనర్‌గా కొనసాగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ సందర్భంగా కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించినవైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎల్లవేళలా తగిన గౌరవం గుర్తింపు లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా పదవుల కేటాయింపుల్లో బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని అన్నారు. పార్టీ అధిష్టానం తనపై విశ్వాసం నమ్మకంతో రెండవసారి కన్వీనర్ గా నియమించి తన బాధ్యతను మరింత పెంచిందని తనకు తిరిగి పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిమాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డిఎంపిపి పాటిల్ భువనేశ్వర్ రెడ్డి మరియుమండల నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని మండల నాయకులు కార్యకర్తల సూచనలు సలహాలు పాటించి పార్టీని బలోపేతం చేసేందుకు ఛాయ శక్తులా కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకుని ముందుకెళ్తామని అన్నారు.

# సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవానికి రానున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**బత్తలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త**



తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం మండలంలోని యర్రాయపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు ప్రారంభించేందుకు రానున్నట్లు తెలుగు రైతు ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని యర్రాయపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన నూతనంగా చేపట్టిన సిమెంట్ రోడ్లను మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు,ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని కూటమి నేతలు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా భోగి సంబరాలు

**బత్తలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త**



చిన్నారిపై రేగుపండ్లు వేస్తున్న దృశ్యం

సంక్రాంతి సంబరాలు ఘనంగా ఆరంభమయ్యాయి. మొదటి రోజున భోగి కావడంతో ఆదివారం అర్ధరాత్రి. నుంచే వాడవాడలా, వీధి వీధిలో, ప్రతి ఇంటి ముంగిట సోమవారం తెల్లవారుజామున భోగి మంటలు వేశారు. ఆనందోత్సాహాలతో యువత కేరింతల నడుమ ఈ మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఇంటిలోని పాత వస్తువులతో భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలినీ లెక్కచేయకుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. బత్తలపల్లి శివాలయం వద్ద శివదీక్షపరులు భోగి మంటలువేసి, మంటల చుట్టూ నాట్యం ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. భోగిపళ్లను చిన్నారులపైపోసి దిష్టితీశారు. చిన్నారులపై రేగిపళ్ళ, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలు. చెరుకు గడ్డల ముక్కలు కలిపి వారిపై పోసి దిష్టి తీశారు. అనంతరం వాటిని ఎవ్వరూ లేని చోట పారేయడం జరిగింది. ఇక మండల కేంద్రమైన బత్తలపల్లిలో సంక్రాంతి సందడి కోలాహలంగా మొదలైంది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు కొత్త బట్టలు, పండుగ వస్తువుల కొనుగోళ్ల సందడితో కూడలి కిక్కిరిశాయి. వ్యాపారం జోరుగా సాగింది. పోలీసులు గ్రామాల్లో పర్యటించి కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు.

# ఎన్నో భోగ భాగ్యాల భోగి

**అగళి, జనవరి 13 ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రైతులు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. ప్రకృతిని పూజించడమే సంక్రాంతి ఉద్దేశ్యం. భోగి పండుగ రోజు పాత వస్తువులను వీధుల్లోని చుట్టుపక్కల ఇళ్ల వారు ఒక చోటుకి వేసి అగ్గిపెట్టడం చలికాలంలో మంటలను వేసి భోగి మంటల చుట్టూ మహిళలు, పురుషులు నృత్యం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి రావడమే ఈ సంక్రాంతి ఉద్దేశ్యం, వేకువ జామునే స్నానం ఆచరించి ఈ పండుగల్లో పాల్గొంటారు. సాయంత్రం భోగి పళ్లు చిన్నారులపై వేయడంతోపాటు ఆట బొమ్మలను అలంకరించి పూజించారు. భోగి అంటే భాగ్యమని అని రైతులకు, ప్రకృతి స్పందించిన వేళ ప్రకృతిని ఘనంగా పూజించడం మన సంస్కృతి సాంప్రదాయం. నదులను, పంటలను, పంటలకు సాయపడిన మూగ జీవాలను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత.

# వీఐపి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత ..!



క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,అర్బన్ సీఐ రాగిరి రామయ్యలు,

**మడకశిర టౌన్ జనవరి 13 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వీఐపి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు . సోమవారం క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అర్బన్ సీఐ రాగిరి రామయ్య, రూరల్ సీఐ రాజ కుమార్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్‌లో మొదటి బహుమతి విద్య శాఖ జట్టుకు, ద్వితీయ బహుమతి పొలిటీషియన్ జట్లకి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అర్బన్ సిఐరాగిరి రామయ్యలు మాట్లాడుతూ: జర్నలిస్టుల ప్రెస్‌క్లబ్ క్రికెట్ టోర్నమెంట్‌లకు 5 మండలాల నుంచి పొలిటీషియన్, పోలీస్ శాఖ, ఉపాధ్యాయులు, విద్యుత్ శాఖ, ప్రెస్ క్లబ్ జర్నలిస్టులుల జట్లు పాల్గొన్నాయని, ఈ పోటీలో విద్యుత్ శాఖ జట్టు ప్రథమస్థానం, పొలిటీషియన్‌జట్టు ద్వితీయస్థానం సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో ప్రహరీగోడ, ట్రాక్ కూడా నిర్మాణం చేపట్టడానికి నాతోపాటు మన ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు వంతు సహాయసహకారాలు ఉంటాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కెప్టెన్లు డాక్టర్ రవి శంకర్ ఖీ విద్యుత్ శాఖ సాయి కృష్ణ ఖీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్ నరసింహ రాజు, న్యాయవాది త్రిలోక్,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ జైపాల్, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్‌కన్నా, గుడ్డుగుర్కిమారుతి, ఎంఈఓ భాస్కర్‌ఖీ ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, పోలీస్ శాఖ,ఉపాధ్యాయులు, పొలిటీషియన్, విద్యుత్ శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర కబడ్డి విన్నర్ ఆర్డిటి జట్టు

## - జెడ్పిటిసి డిసి అశోక్ నగదు, కప్పుల వితరణ

**సోమందేపల్లి జనవరి 13 ప్రభాతవార్త**



విన్నర్ జట్టుకు టోపీ, నగదు అందిస్తున్న ఎస్ఐ రమేష్ బాబు, జెడ్పిటిసి డిసి.అశోక్

అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీలను మండల కేంద్రమైన సోమందేపల్లిలో ఈ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి డిసి అశోక్ నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత హైస్కూల్ ఆవరణలో సోమవారం నిర్వహించిన పోటీలలో జిల్లా స్థాయి జట్లతో పాటు రాష్ట్రస్థాయి జట్లు కూడా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో అనంతపురం ఆర్ డి టి జట్టు విజేతగా నిలిచింది. బెంగళూరుకు చెందిన జై కిసాన్ జట్టు రన్నర్గా గెలుపొందింది. పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. విజేతలకు ట్రోఫీ,15 వేలు



కబడ్డీ విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

నగదు, రన్నర్‌కు 10,000 నగదు, ట్రోఫీ స్థానిక ఎస్సై రమేష్ బాబు చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగ సోమందేపల్లి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు డిసి అశోక్ మాట్లాడుతు 2017 ఈ స్పోర్ట్స్ క్లబ్ ప్రస్థానం ఏర్పాటు చేశామన్నారు.దీని ద్వారా వాలీబాల్,సాఫ్ట్ బాల్,కబ్బడ్డి పోటీలను నిర్వహిస్తున్నామని,సోమందేపల్లి ప్రజలు,కమిటి సభ్యుల సహకారంతో ఇంతపెద్ద కార్యక్రమం దిగ్విజయంగ నడుపుతున్నామని,మన గ్రామం నుండే కాకుండా ఇతర పట్టణాల నుండి,కర్నాటక నుండి క్రీడాకారులు వచ్చి ఈ పోటిల్లో పాల్గోన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్య అతిథిగవచ్చిన యస్ఐ రమేష్‌బాబు మాట్లాడుతు క్రీడలుమానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని,ఇటువంటి కార్యక్రమంను ఈస్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు కమిటి వారికి అభినందనలు అన్నారు.,నేటి కాలంలో యువత మత్తు పదార్థాలకు బానిసలౌతున్నారని,తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించక గంజాయి,డ్రగ్స్,తదితర చెడు అలవాట్లకు బానిస ఔతున్నారని, ఎవరు కూడా చెడు అలవాట్లకు అలవాటు పడకుండ ఇలాంటి క్రీడలు ఆడి,తమ గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని,మీతల్లిదండ్రుల గౌరవాన్ని పెంచాలన్నారు.అనంతరం డిసి అశోక్,యస్ ఐ రమేష్ బాబు,సోమందేపల్లి స్పోర్ట్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు గట్టా మంజునాథ్ కబ్బడ్డి లో గెలిచిన అనంతపురం ఆర్డిటి టీం,రన్నరప్ గ నిలిచిన బెంగళురుకి చెందిన జై కిసాన్ టీంలకు ట్రోఫితో పాటు,15 వేలు,10వేల నగదు అందించారు.ఈ కార్యక్రమంలో పీఈటి విజయరామారావు, మారుతి, హరి, మణి, సురేష్, సుధీర్, ఆదిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బనశంకరిదేవి 19వ వార్షికోత్సవ వేడుకలు

**అమరాపురం జనవరి 13 ప్రభాతవార్త**



విశేష పూజలు దృశ్యం

మండల పరిధిలో హాలుకూరు గ్రామమునందు శ్రీ బనశంకరి దేవి 19వ వార్షికోత్సవ వేడుకలను పౌర్ణమి సందర్భంగా సోమవారం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వాహకులు బనశంకరి దేవి యువక సంఘం అధ్యక్షుడు కాసవేగౌడ ఎం,హనుమంతేగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి తెల్లవారుజామునే అభిషేకం మహామంగళహారతి మరియు అర్చనలు విశేషపూజ కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా సుబ్బారావు ఇంటిఆవరణంలో ఉన్న బనశంకరిదేవి అమ్మవారి పురోహితులు భక్తిశ్రద్ధలతో విశేషపూజలను నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను యువ నాయకులు హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజా కార్యక్రమాలనిర్వహించారు. విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సంక్రాంతి పండుగ అందరికీ శుభాలు చేకూర్చాలి

## -ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**




వై.శివరామిరెడ్డి

తెలుగుజాతి సగర్వంగా జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ సంక్రాంతి అందరికీ శుభాలను చేకూర్చాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం ఆయన ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో సకాలంలో వర్షాలుపడి పాడి పంటలతో రాష్ట్ర సుభిక్షం కావాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ప్రతిఒక్కరూ ఆర్థికంగా బలపడి ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. తెలుగు రాష్ట్రాలలో తెలుగువాకిలన్నీ పండుగ శోభతో కళకళలాడాలని ఆకాంక్షించారు.

# హంద్రీనీవా కాలువను వెడల్పుచేసి ప్రతి ఎకరానికి నీరందించాలి

## -రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు



సీపీఐ కార్యాలయంలో జరిగిన సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం దృశ్యం

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువను వెడల్పుచేసి ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీటి అందించాలని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు కోరారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సోమవారం సీపీఐ పార్టీ ఉరవకొండ నియోజవర్గ సమితి ఆధ్వర్యంలో ఆపార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరుగగా పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్ రహిమాన్, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్ తదితరులు పాల్గొనగా వివిధ అంశాలపై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా కాలువకు లైనింగ్ కాకుండా వెడల్పు చేసి జిల్లాకు అదనంగా నీటిని తీసుకురావాలన్నారు. ప్రధాన కాలువకు అనుబంధంగా డి స్ట్రిబ్యూటరీ కాలువలు నిర్మించి ఆయకట్టుకు నీటి అందించాలని కోరారు. హంద్రీనీవాను హెచ్ఎల్‌సీతో అనుసంధానంచేసి జీబీసీ కాలువకు నీటిని అందించాలన్నారు. రాష్ట్ర సరిహద్దు నుండి హెచ్ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ పనులు చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి తుంగభద్ర డ్యాం నుండి నికర జలాలను పూర్తిస్థాయిలో తీసుకురావాలన్నారు. తుంగభద్ర డ్యాం నుండి పీఏబీఆర్‌కు 11 టీఎంసీల నికర జలాలను అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పీఏబీఆర్ కుడి, ఎడమ కాలువలు, ఎంపీఆర్, జీడిపల్లి రిజర్వాయర్ల ద్వారా 55వేల ఎకరాలకు సాగునీటి అందించి రైతుల కష్టాలను తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు గెన్నె మల్లేష్, పురిడి తిప్పయ్య, మురళి, రవి, రామాంజినేయులు, దేవేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మలరాయుడు, కాంగ్రెస్ నాయకులు రమేష్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాలమ్మ దేవత రథోత్సవం

## - మూడు రోజులుగా ఘనంగా కాలమ్మ ఉత్సవాలు

**అగళి, జనవరి 13 ప్రభాతవార్త**



రథంలో ఊరేగుతున్న దేవత

మండల కేంద్రమైన అగళిలో వెలిసిన పురాతన కాలమ్మదేవత రథోత్సవం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. గత మూడు రోజులుగా అభిషేకాలు, హోమాలను నిర్వహించారు. వేద పండితులచే ఘనంగా పూజలు నిర్వహించారు. కాలమ్మదేవతతో పాటు శివున్ని పూజించారు. కాలమ్మ మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. మృత్యుంజయ హోమం, గణపతి పూజ, లక్ష్మిపూజ, విష్ణు సహస్ర నామం, శివపూజలను వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య దేవిని పూజించారు. రథాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి, దేవి మూల విరాట్‌ను అగళి పుర వీధుల్లో ఊరేగించారు. హాజరైన భక్తులకు ఆలయ మండలి వారు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

# నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథంకి ఘన నివాళి

## గోరంట్ల మండలం ఎంఆర్పిఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు



నివాళులర్పిస్తున్న నాయకులు

**గోరంట్ల జనవరి 13 ప్రభాతవార్త**

నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం రాత్రి కన్నుమూశారని తెలియజేయుటకు చింతిస్తూ, శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల ఎమ్మార్పీఎస్ మరియు ఎంఈఎఫ్ కార్యాలయం లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.తను పార్లమెంటేరియన్ గా ఎమ్మార్పీఎస్ లక్ష్యమైనటువంటి ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో కృషిచేసిన మహోన్నతమైన వ్యక్తి మొదటి టర్మ్ లో 2000 సంవత్సరం 2004 సంవత్సరం వరకు జరిగిన వర్గీకరణలో తను తెలుగుదేశం పార్టీలో ఎంపీగా ఉన్న సమయంలో వర్గీకరణ చేయడంలో కీలకమైన భూమిక పోషించారు. వర్గీకరణ సుప్రీంకోర్టులో కొట్టివేయబడిన తర్వాత అవకాశం ఉన్న ప్రతిసారి పార్లమెంట్లో వర్గీకరణ గురించి తన గొంతుకని మాదిగ జాతి తరపున వాని వినిపించిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం ఎమ్మార్పీఎస్ కు తీరని లోటుగా భావిస్తున్నాం తనకు గోరంట్లలో ఘన నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమంలో మధుసూదన్ సాకేత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సూచన మేరకు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పెద్దింటి రమేష్ బాబు, ఎం ఈ ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఓబులేసు, ఎంజిఎఫ్ సాల్మన్ రాజు ,కే .అంజినప్ప ,ఏ .నాగేష్, పీవీ నాగరాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సైకిల్ నరసింహులు, సీనియర్ జర్నలిస్టు పూజారి నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

# గురుస్వాములను సత్కరించిన మాలదారణ భక్తులు

**గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త**



గురుస్వాములను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని శ్రీవారివారవుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు, గురుస్వాములను సోమవారం ఘనంగా సత్కరించారు. ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరుతున్న సందర్భంగా మాలదారణ భక్తులు ఆలయంలోని అర్చకులు, గురుస్వాములను ఘనంగా సత్కరించారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.

# కరెంట్ బిల్లులు..భోగి మంటల్లో బుగ్గి

## - వ్యవసాయ కార్మిక సంఘం వినూత్న నిరసన



కరెంట్ బిల్లులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 13 ప్రభాతవార్త**

గోరంట్ల మండల కేంద్రంలోని వినాయకనగర్‌లో నివాసం వున్న పేదలు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని భోగి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ బిల్లులు పెంచమని, పెంచిన చార్జీలు తగ్గిస్తామని నాణ్యమైన విద్యుత్ ఇస్తామని రాష్ట్రన ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏరు దాటే వరకు ఏటి మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వుందని విమర్శించారు. నేటి కరెంట్ బిల్లులు చూస్తుంటే బతుకులు భగ్గుమంటున్నాయని బాధపడ్డారు. ప్రభుత్వ విధానం చూస్తుంటే సూపర్ సిక్స్ పథకాలు అమలు పట్ల కూడా రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నేత్రావతి, గీతమ్మ, విజయమ్మ, కిష్టప్ప, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్లలో ప్రారంభానికి నోచుకోని పీహెచ్‌సీ నూతన భవన సముదాయం..!

## - రూ.1.21 కోట్లతో భవన నిర్మాణం, రూ.63 లక్షలతో మౌళిక సదుపాయాలు

## - ప్రహరీగోడ నిర్మాణం పూర్తి అయితే కొత్త భవనాల్లోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర







రాకెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన నూతన పీహెచ్‌సీ భవనం, ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహిస్తున్న పాత డిస్పెన్సరీ (ఫైల్ ఫోటో), డిస్పెన్సరీలో రోగులు కూర్చొవడానికి వేసిన బల్లపై మందులు, అక్కడే మంచం వేసిన దృశ్యం (ఫైల్ ఫోటో)

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ప్రారంభానికి నోచుకోవడంలేదు. నిర్మాణం పూర్తి అయి దాదాపు రెండున్నరేళ్ళు కావస్తుండగా పీహెచ్‌సీ ఇప్పటికీ శిదిజలమైన పాత డిస్పెన్సరీ భవనాల్లోనే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా పీహెచ్‌సీలకు నూతన భవనాలను నిర్మించింది. ఇందులో భాగంగా రాకెట్ల పీహెచ్‌సీ నూతన భవనాల నిర్మాణానికి 1.84 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయగా అందులో 1.21 కోట్ల రూపాయలు భవన నిర్మాణానికి మిగిలిన 63 లక్షల రూపాయలు సామాగ్రి, మౌళిక వసతులకు కేటాయించింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే భవన నిర్మాణం పూర్తికాగా ప్రహరీగోడ నిర్మాణం జరుగాల్సి ఉంది. ప్రహరీగోడ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నందున పీహెచ్‌సీ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించడంలేదని తెలుస్తోంది.

**శిదిజలమైన డిస్పెన్సరీ భవనాల్లో కొనసాగుతున్న పీహెచ్‌సీ :** ప్రస్తుతం గ్రామంలోని శిదిఝలమైన డిస్పెన్సరీ ఇరుకు భవనంలో పీహెచ్‌సీ నిర్వహిస్తున్నారు. గ్రామంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వైద్యం కోసం వందలాదిగా వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వైద్యులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వివిధ విభాగాలకు ప్రత్యేకించి గదులు లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బల్లలపైనే మందులు, ఇతరత్రా సామాగ్రిని భద్రపర్చుకోవాల్సి వస్తోంది. రోగులకు ప్రాథమిక వైద్యం అందించే బెడ్లు సైతం అక్కడే ఏర్పాటు చేసుకోవాల్సి రావడంతో ఇటు రోగులతోపాటు, వైద్యులు, సిబ్బందికి కూడా ఇబ్బందులు తప్పడంలేదు. వీలైనంత త్వరగా నూతన పీహెచ్‌సీ భవనాల నిర్మాణ పెండింగ్ పనులు పూర్తి చేసి పీహెచ్‌సీను అందులోకి మార్చేందుకు జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలు తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**ప్రహరీగోడ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయి :** పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తి అయిందని ఇదివరకటి కాంట్రాక్టర్ ప్రహరిగోడ నిర్మాణ పనులు చేయకుండా వదిలేయడంతో 14 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రహరీ నిర్మాణానికి కొత్తగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని ఆర్అండ్‌బీ ఉరవకొండ జేఈ కావ్య 'ప్రభాతవార్త'కు తెలిపారు. సర్వే చేయించి త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేసి భవన సముదాయాన్ని వైద్య ఆరోగ్యశాఖకు అప్పగిస్తామని జేఈ వివరించారు.

03ATP13_03ATP13.qxd 13-01-2025 PM 11:51 Page 1



# మున్సిపల్ కార్యాలయం కార్పోరేట్ కార్యాలయాన్ని తలపించేలా ఉంది

## - తాడిపత్రి మున్సిపల్ కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఐఏఎస్ అధికారులు
## - మున్సిపల్ కార్యాలయం పనితీరుపై జె.సి ప్రభాకర్‌రెడ్డికి ప్రశంసలు

తాడిపత్రిటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి మున్సిపల్ కార్యాలయాన్ని చూసి ఇది మున్సిపల్ కార్యాలయమా లేక కార్పోరేట్ కార్యాలయా అని ఐఏఎస్ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో సోమవారం ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్నలు పర్యటించారు. పర్యటనలో భాగంగా తాడిపత్రి మునిసపల్ కార్యాలయాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి రూమును వారు పరిశీలించారు. కౌన్సిల్ మీట్ సమావేశపు గదిని, కార్యాలయంలోని వసతులు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. కార్పోరేట్ కార్యాలయాన్ని తలపించేలా మున్సిపల్ కార్యాలయం వుందని వారు కొనియాడారు. తాడిపత్రి మున్సిపాలిటీలో జరుగుతున్న కార్యక్రమాల గురించి, అండర్‌డ్రైనేజి వ్యవస్థ, సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు, మొక్క ల పెంపకం, చెత్త సేకరణ, రీసై క్లింగ్ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ ఇంత చక్కటి మున్సిపల్ కార్యాలయాన్ని తాము ఎప్పు డూ చేడలేదని మున్సిపల్ కా ర్యాలయం పనితీరుపై ఐఏ ఎస్ అధికారులు మున్సిప ల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.



ఐఎఎస్ అధికారులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# వృద్ధులకు సేవతో సంక్రాంతి పండుగ సంబరాలు : ఆకుల ఫ్యామిలీ

నార్పల, జనవరి 13. ప్రభాతవార్త:

నార్పల మండల కేంద్రంలో గల టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)నియోజకవర్గ ప్రజలకు,మండల ప్రజలందరికీ,రైతులకు భోగి,మకర సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలుతెలియజేశారు.ఆర్డీటి క్రికెట్ టీం కోసం సెలెక్ట్ అయిన క్రీడాకారునికి స్పోర్ట్స్ డ్రెస్ కొనుగోలు కోసం ఆకుల బాబు రూ.3000 ఆర్థిక సాయం అందించారు. కురగానిపల్లి గ్రామంలోని చెన్నకేశవ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించి, వారందరికీ స్వెటర్లను వితరణ చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు వృద్ధులు ఆకుల బాబు, ఆకుల కిషోర్,మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆకుల బాబు మాట్లాడుతూ: వైసిపి ప్రభుత్వ విధానాలన్నీ భోగి మంటలలో కాలిపోయా యని వ్యాఖ్యానించారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,మరియు నారా లోకేష్ నాయకత్వంలో ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి జరిగేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా నార్పల మండలానికి కేవలం ఆరు నెలల కాలంలో నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రతేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల కుటుంబ సభ్యులు ఆకుల కిషోర్, ఇస్మాయిల్,ప్రదీప్ ఆచారి, సాలేహా,కుళ్లాయప్ప,టిడిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

### ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 13 ప్రభాతవార్తప్రజా కవి మహా యోగి వేమన జయంతిని పురస్కరి ంచుకొని ఈ నెల 19వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా వేమన జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నరేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన రచించిన పద్యాలు ఎంతో గొప్పవి. కులమతాలక తీతంగా ఆయన పద్యాలకు ఇప్పటికీ మంచి ప్రాచుర్యం ఉంది. వేమన రాసిన పద్యాలను ఇంగ్లీషులో కూడా అనువదించారు. వర్షానికి తడవని వారు వేమన పద్యాలు వినని వారు తెలుగువారిలో ఉండరు అనేది అక్షర సత్యం. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం పోరాట ఫలితంగా వేమన జయంతిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. కావున ఇప్పుడున్న ప్రభుత్వం వేమ న జయంతిని ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి బంధువులు, వేమన భక్తులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం శ్రేణులు జనవరి 19వ తేదీ వేమన జయంతిని అన్ని ప్రాంతాలలో నిర్వహించాలని కోరారు.

## .పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గించాలి - సిపిఎం నేతల డిమాండ్



భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న విద్యుత్ బిల్లులు

కదిరి, జనవరి 13 ప్రభాతవార్త

.పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని స్మార్ట్ మీటర్ల విధానం ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శివాలయం వీధి, రాయలసీమ సర్కిల్‌లో భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి జివిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై దాదాపు 20 వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారం మోపిందన్నారు. అధాని కంపెనీ లాభం కోసం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకొచ్చిందన్నారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపిందని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబ్‌జాన్, ముస్తక్, రఫీ, మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

# ముగిసిన ధనుర్మాస పూజలు

పామిడి, జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు గత నెల రోజులుగా వివిధ కార్యక్రమాలతో జరుగుతున్న ధను ర్మాస పూజలు సోమవారం ఘనంగా ముగిశాయి. తిరుప్పావై, భగవద్గీత, స్తోత్ర పారాయణాలను చదివారు. సెలవా మాఉ సెలవా శ్రీ రంగనాథ సెలవా ఆనందరూప సెలవా కలియుగంబున అంటూ గేయాన్ని ఆలపించటంతో పూజలను ముగించారు. శ్రీకృష్ణ విశ్వరూప సందర్శన చిత్రపటాన్ని, గోదాదేవి శ్రీ కృష్ణ విగ్రహాలు, శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని అలంకరించగా భక్తులు ప్రత్యేక పూజలు చేపడుతూ స్వాముల వారి కృఫకు పాత్రులయ్యారు. అనంతరం దేవాలయ అర్చకులు రఘునాథశర్మ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



.ప్రత్యేక అలం కరణలో దర్శన మిస్తున్న శ్రీ కృష్ణ చిత్రపటం, గోదాదేవి శ్రీ కృష్ణ విగ్రహాలు

## తిమ్మమ్మ దేవతను దర్శించుకున్న కదిరి ఆర్డిఓ వెంకట శాస్త్రి



తిమ్మమ్మ దేవతను దర్శించుకున్న కదిరి ఆర్డిఓ వెంకట శాస్త్రి

నంబులపూలకుంట, జనవరి 13 ప్రభాతవార్త

తిమ్మమ్మ మర్రిమాను ఆర్డిఓ వెంకటశాస్త్రి కుటుంబ సమేతంగా సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొని గైడ్స్ ద్వారా తిమ్మమ్మ మర్రిమాను చరిత్రను తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ.. శివుని యొక్క అంశ తిమ్మమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకొని తొలి పండుగ రోజు మహాతల్లి దరి ంచుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలపడం జరిగింది. అలాగే మండల ప్రజలు, నాయకులు, అధికారులు ప్రతి ఒక్కరు ఈ తొలి పండుగని కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండాలని తిమ్మమ్మ మ హా దేవత దీవెనలు ప్రతి ఒక్కరికి అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు.

# భక్తుల రద్దీతో కిటకిటలాడిన శ్రీ భోగేశ్వర దేవాలయం



శ్రీ భోగేశ్వరస్వామిని అలంకరిస్తున్న అర్చకులు

పామిడి, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ భోగేశ్వ రస్వామి దేవాలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. స్వామి వారు భక్తుల నుండి విశేష పూజలు అందుకున్నారు. అరు ద్ర నక్షత్రం, పౌర్ణమి, సోమ వారం ఒకేరోజు కలిసి రావటం తో భక్తులు అభిషేకాలు, అర్చనలను చేయించుకున్నారు. అర్చకులు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాలు, సుఘంద ద్రవ్యాలు, రుద్రాక్ష, బిల్వ, జల అభిషేకాలు చేశారు. అనంతరం అష్టోత్తర శతనామవలి, పుష్పా ర్చన, నవవిద మంగళహారతులు గావించారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ భోగేశ్వరస్వామిని దర్శంచుకున్న భక్తాదులు పూజలు చేపడుతూ స్వామి వారి కృఫకు పాత్రులై తీర్థప్రసాదాలను స్వీకరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల రద్దీతో దేవాలయం కిటకిటలాడగా వారు చేసిన శివ నామ స్మరణ మారుమ్రోగింది.

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా అంజన్‌బాబు

తలుపుల,జనవరి13,ప్రభాతవార్త:

మండలపరిదిలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన అంజన్‌బాబును దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయినట్లు తెలిపారు.ఆదివారం కదిరి ఆర్‌అండ్‌బి బంగ్లావద్ద ఉన్న యన్,జి,ఓ హోమ్ నందు జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి సుబ్బారావు,సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అంజన్‌బాబు ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా అంజన్‌బాబు మాట్లాడుతూ ముందుగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలన్నారు.అనగారిన ఎస్సీల అభ్యున్నతి కోసం తన శక్తి వంచన లేకుండా సేవ చేస్తానన్నారు.ప్రభుత్వాలు,మారిన దళితుల బ్రతుకులు మారలేదన్నారు.జిల్లాలో ఉన్న దళితులకు అందుబాటులో ఉండి వారికి ఏ సమస్య వచ్చిన తక్షణమే స్పందించి పరిష్కారం కోసం పాటు పడతానన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు హసాన్, తలుపుల మండల నాయకులు కార్యదర్శి ఈశ్వరయ్య, ఎల్‌వి. రమణ,సిద్దయ్య,మండల నాయకులు,కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్నికయిన అంజన్‌బాబు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మెయిన బజార్‌లోని పెద్దమ్మ దేవాలయం సమీపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం భోగి పండుగను పురస్కరించుకుని తెల్లవారుజామున భోగి మంటలు ఏర్పాటు చేశారు. అనంతరం పెద్దఎత్తున పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొని రంగవల్లుల పోటీలు, డ్యాన్స్‌లు చిన్నపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.



భోగి మంటలు వేసిన దృశ్యం

## రాయలచెరువులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

మకరసంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని రాయలచె రువు గ్రామంలో సివిఆర్ ప్రైవేటు పాఠశాల సమీపంలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి ప్రత్యేక బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సూర్యనారాయణ, రంజిత్‌కుమార్, కత్తి రమేష్‌బాబు, ఇస్మాయిల్, రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

మకరసంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన పోలా సరితకు ప్రథమ బహుమతిని స్టోర్ డీలర్ అసోసియేషన్ తరుపున ఫ్రిడ్జ్, ద్వితీయ బహుమతి దాసరి సరళకు తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు వాషింగ్‌మిషన్, తృతీయ బహుమతి పద్మినికి గ్రైండర్‌ను మాజీ ఎంపిటిసి దడియాల రవి, నాల్గవ బహుమతి శరణ్యకు ఎయిర్‌కూలర్‌ను జనసేన కన్వీనర్ కోడి సునీల్, ఐదవ బహుమతి రాజ్యలక్ష్మికి శ్రీభద్రావతి కాఫీ వర్క్స్ వద్దిరాజ, ఆరవ బహుమతి ధనలక్ష్మికి పట్టుచీరను మందాటి దేవేంద్రనాయుడు, ఏడవ బహుమతి సుజాతకు వెండి ప్రతిమను బిజెపి నాయకుడు గంగాధర్, ఎనిమిదవ బహుమతి నాగలక్ష్మికు మిక్సీని కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, తొమ్మిదవ బహుమతి రాజ్యలక్ష్మికి మిక్సీ స్టాంపుల సూరి, పదవ బహుమతి రామాంజనమ్మకు ఐరన్‌బాక్స్‌ను ఎస్‌వి ఎలక్ట్రానిక్స్ ఉమేష్‌చంద్రల సహకారంతో అందచేశారు. సంక్రాంతి శోభను ఉట్టిపడేలా సంస్కృతి, సాంప్ర దాయాలకు పెద్దపీట వేస్తూ మహిళలు వేసిన రంగవల్లులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

## విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

తాడిపత్రిటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం తాడపత్రి పట్టణంలోని విజయ నగర్‌కాలనీ, కాల్వగడ్డవీధి, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. న్యాయ నిర్ణేతలు ఆయా ప్రాం తాల్లో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. అంబేద్కర్ కాలనీలో గెలుపొం దిన శ్రీదేవి అనే మహిళకు ప్రథమ బహమతి 1116 రూపాయలను, ద్వితీయ బహుమతి భువనేశ్వరికి 516 రూపాయలన, తృతీయ బహుమతి సౌమ్యకు 216 రూపాయలను అంబేద్కర్‌నగర్ కౌన్సిలర్ అంజనమ్మ, బిజెపి పట్టణా ధ్యక్షులు ఆంజనేయులు చేతుల మీదుగా అందచేశారు. గెలుపొందిన మహిళ లకు నగదుతో పాటు భరతమాత చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమం లో సౌభాగ్యసింధూ ట్రస్ట్ నిర్వాహకులు పివి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందచేస్తున్న కౌన్సిలర్ అంజనమ్మ

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి సోమవారం మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుప తిలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైకాపా పార్టీకి తాడిపత్రి లీడర్ రమేష్‌రెడ్డి అంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతోంది. ఇదిలా వుండగా ఈ మధ్యకాలంలో రమేష్‌రెడ్డి తరుచూ మాజీ సిఎం జగన్‌మోహ న్‌రెడ్డి, మాజీ జిల్లా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కలుస్తుండడం ప్రచారానికి బలాన్ని చేకూరుస్తోంది. ఏది ఏమైనప్పటికీ తాడిపత్రి నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలకు అండగా నిలబడే నాయకుడు ఎవరనేది తాడిపత్రి ప్రజలు వేచి చూడాల్సిందే.



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

## ఆలూరుకోనలో ప్రత్యేక పూజలు

తాడిపత్రిరూరల్, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం, భోగి పండుగను పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాల తో ప్రత్యేకంగా అలం కరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనే యస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపా తాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కు లు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

## బిల్వపత్ర అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం బిల్వపత్ర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

యాడికి, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని కోనరోడ్డు సమీపంలో జొన్నసొప్పతో వెళు తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలడంతో మంటలు వ్యాపిం చాయి. గమనించిన డ్రైవర్ అప్రమ త్తమై పశుగ్రాసాన్ని అన్‌లోడ్ చేశాడు. కోనఉప్పల పాడు గ్రామా నికి చెందిన డ్రైవర్ చాకచక్యంతో పశుగ్రాసాన్ని అన్‌లోడ్ చేయడంతో స్థానికులు హుటావుటిన తరలివచ్చి నీటి బిందెలతో మంటలు అర్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



దగ్ధమవుతున్న పశుగ్రాసం

## కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతారా

### - మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడిన సిఐటియు నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతారా అంటూ మున్సిపల్ అధికా రులపై సిఐటియు నాయకులు మండిపడ్డారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికురాలు ప్రమీల అండర్‌డ్రైనేజి ఎస్‌టిపి టు వద్ద పనిచేస్తూ ప్రమాదవశాత్తు డ్రైనేజి కుంటలో పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. తోటి కార్మికుల సహాయంతో ఆమెను సర్వ జన ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు అక్కడికి చేరుకుని కార్మికురాలి పరిస్థితిపై డాక్టర్‌ను అడిగి తెలు సుకున్నారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికు రాలును ఏఇ తేజ డ్రైనేజి వర్క్ ఎలా అప్ప గిస్తారని అధికారులు కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని వాపోయారు. కార్మికులపై ఇటువంటి దుస్థితి కొనసాగించకుండా అధికారులు చూడాలని లేని పక్షాన రానున్న కాలంలో అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, ఉమాగౌడ్, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న కార్మికురాలిని పరామర్శిస్తున్న దృశ్యం

## మద్యం మత్తులో వ్యక్తి మృతి

అమడగూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ కొలిమిరాళ్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ల గంగాధర్ (35) అనే వ్యక్తి ఆదివారం రాత్రి చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్‌ఐ వెంకటనారాయణ తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. గంగాధర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. భార్య రెండు నెలల క్రితం కుటుంబ కారణాల వల్ల భర్తతో గొడవపడి తన పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో గంగాధర్ మన స్థాపంతో మద్యం సేవించి ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి హెడ్‌కానిస్టేబుళ్లు సుధాకర్, భాస్కర్, రత్నాకర్‌లు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



మృతి చెందిన గంగాధర్

## అరటిచెట్లను నరికివేసిన కేసులో నిందితులు అరెస్ట్

పుట్లూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని కుమ్మనమల గ్రామంలో గరికపాటి సుదర్శన్ నాయుడు తోటలోని అరటిచెట్లను నరికివేసిన కేసులో నిందితులను సోమవారం నారాయణరెడ్డిపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు సిఐ సత్యబాబు తెలిపారు. పుట్లూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ మాట్లాడుతూ సీలం మనోహర్, సీలం సురేంద్ర అలియాస్ సూరి, శీలం చిన్నపెద్దిరాజు, కాటం సురేష్, శీలం చిన్నపెద్దరాజు అనే వ్యక్తులు తమకు ఫీల్డ్ అసిస్టెంట్, స్టోర్ డీలర్ పోస్టులు రాకుండా సుదర్శన్‌నాయుడు అడ్డుం డుతున్న కారణంగా ఆయనకు ఆస్తి నష్టం కలగచేయాలని నిర్ణయించుకుని ఈ ఘటనకు పాల్పడినట్లు నిందితులు వెల్లడించారన్నారు. రైతులను నష్టపరచాలనే ఉద్దేశ్యంతో చెట్లను నరికివేసిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని వారిని జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరుగుతుందన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎంతటి వారినైనా ఎవరైనా చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.



నిందితులను చూపుతున్న పోలీసులు

## దానిమ్మ, చామంతి తోటలను పరిశీలించిన ఐఎఎస్ అకడమిక్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్

పుట్లూరు, జనవరి 13 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని ఏ.కొండాపురం వద్ద ఉన్న దానిమ్మ, చామంతి తోటలను సోమవారం ఐఎఎస్ అకడమిక్ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు దానిమ్మ పంట సాగు, డ్రిప్ సౌకర్యం, ఎంత ఖర్చు అయింది ఎంత విస్తీర్ణంలో తోటను సాగుచేశారు, ఖర్చు, ఆదాయం తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు పద్మావతికి చెందిన దానిమ్మ తోటలో ఆమె కుమారుడు మోహన్ దానిమ్మ పంటసాగు, ఇతర వివరాలను వారికి తెలియచేశారు. అనంతరం చామంతి తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంట సాగు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మచ్చుకోట గ్రామం వద్ద బనానా ప్యాకింగ్, ఎగుమతి, గ్రేడింగ్, వాషింగ్ చేసే యూని ట్‌ను తనిఖీ చేసి పలు వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఏపిఎంఐపిడి రఘునాథరెడ్డి, ఉద్యానశాఖ అధికారి పల్లవి, తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



దానిమ్మతోటను పరిశీలిస్తున్న కలెక్టర్, తదితరులు

## గ్రామాల్లో కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు - ఎస్ఐ




గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఆంజనేయులు

పెద్దవడుగూరు, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ఎవరైనా కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. మండలంలోని క్రిష్టిపాడు, అప్పేచెర్ల, జి.వెంక టాంపల్లి, విరూపాపురం, ఆవులాంపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందేలు, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన గ్రామస్తులకు సూచించారు.

